:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో:: (28.12.2020)

రాగం : సింధుభైరవి రచన : శ్రీ ప్రయాగ రంగదాసు

**01.** పల్లవి : రామ రామ అనరాదా రఘుపతి రక్షకుడని వినలేదా !
కామ జనకుని కథవిను వారికి కైవల్యంబే కాదా !! !! రామ రామ !!

**02.** చరణం : ఆపద్బాంధవుడగు శ్రీరాముని ఆరాధింపగ రాదా !
పాపంబులు పరిహారమొనర్చెడి పరమాత్ముండే కాదా !! !! రామ రామ !!

**03.** చరణం : సారహీన సంసార భవాంబుధి సరగున దాటక రాదా !
నీరజాక్షుని నిరతము నమ్మితే నిత్యానందమే కాదా !! !! రామ రామ !!

**04.** చరణం : వసుధను గుడి మెల్లంకను వెలసిన వరగోపాలుడే కాదా !
పసివాడగు శ్రీరంగ దాసుని పాలించుట వినలేదా !! !! రామ రామ !!

\- - -